TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony, Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

సంపుటి : 3 | సంచిక : 204 | బుధవారం 13 నవంబరు 2024 | పేజీలు : 4 | వెల రూ. 3 | ఎడిటర్ : సిహెచ్. ముకుంద రావు | 9043514736, 9840467131 | online E-paper



## బడ్జెట్‌పై ఎమ్మెల్యేలకు అవగాహన



**అమరావతి** : రాష్ట్ర బడ్జెట్‌పై అసెంబ్లీ కమిటీ హాల్‌లో కొత్త ఎమ్మెల్యేలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. పార్లమెంట్ రీసెర్చ్ స్టడీస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం వరకూ ఎమ్మెల్యేలకు శిక్షణ కార్యక్రమం కొనసాగింది. శాసనసభకు తొలిసారి ఎన్నికైన 84 మంది, రెండోసారి ఎన్నికైన 39 మందికి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. సభలో బడ్జెట్ ప్రవేశపెట్టడం నుంచి ఆమోదించే వరకూ గల ప్రక్రియపై అవగాహన కల్పించారు. అనంతరం సీఎం అధ్యక్షతన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం జరిగింది.



## బీఆర్ నాయుడిని ఎందుకు జైలుకు పంపలేదు?



**హైదరాబాద్:** ప్రజల తరపున టీవీ5, ఈనాడు, ఏబీఎన్ ప్రశ్నించడం మానేశాయని వైఎస్సార్‌సీపీ నేత పోసాని కృష్ణ మురళి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో అరాచక పాలన జరుగుతుందని ధ్వజమెత్తారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ అని ప్రచారం చేశాడు. ఇవ్వడం మానేశాడు. బస్సులు ఫ్రీ, ఆడపిల్లలకు 15 వేలు అన్నాడు. ఇంతవరకు ఇవ్వలేదు. హామీల గురించి ప్రశ్నిస్తున్నవారిని అరెస్టులు చేయిస్తున్నాడు" అంటూ పోసాని నిలదీశారు. "నేను రోడ్డు మీదకు వస్తే కార్యకర్తతో చంపించే లెవెల్‌లో టీవీ 5 కథనాలు ఉన్నాయి. నేను సైకో అని.. పార్టీలు మారతానని ప్రచారం చేస్తోంది. చంద్రబాబు ఆరు వందల వాగ్దానాలు చేశాడు. మేము ఎందుకు ప్రశ్నించకూడదు. నాలాంటి వాళ్లను తిట్టినందుకు టీవీ5 నాయుడికి టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చారు. చంద్రబాబు కాళ్ల దగ్గరకు వెళ్లి డబ్బు సంపాదించుకున్నారు. బీఆర్ నాయుడు సినిమా ఇండస్ట్రీని తిట్టించాడు. సినీ ఇండస్ట్రీలో ఆడవాళ్లను తిట్టించిన బీఆర్‌నాయుడిని ఎందుకు జైలుకు పంపలేదు?' అని పోసాని ప్రశ్నించారు.

## ఆ విషయంలో ప్రతిపక్షాలు పీహెచ్‌డీ చేశాయి



**ముంబయి:** ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారంటూ దుయ్యబట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రాపుర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా,శివసేన, ఎన్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మహారాష్ట్ర గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. 'రెండున్నర ఏళ్లలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడాన్ని ప్రజలంతా చూశారు. అత్యధిక విదేశీ పెట్టుబడులున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఈ గడ్డపై 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. 100 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించాం. నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటు లోకి వచ్చాయి" అని పేర్కొన్నారు. "ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ డబుల్ పీహెడీ చేసింది. ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని ఆ పార్టీ కోరుకుంటోంది. మీ ఐక్యతను నాశనం చేయాలని యత్నిస్తోంది. కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) విదేశాల్లోనూ ఇదే విషయం చెబుతున్నారు. హస్తం పార్టీ కుట్రను భగ్నం చేసేందుకు మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

కాగా.. రాష్ట్రంలో మరోసారి అధికారం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్రంగా యత్నిస్తుండగా..గెలిచేందుకు మహా వికాస్ అఘాడీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

## 'చంద్రబాబు సిక్సర్ కొడితే లబ్ధిదారులు డకౌట్ అయినట్లుగా బడ్జెట్'



**కాకినాడ జిల్లా:** చంద్రబాబు సిక్సర్ కొడితే లబ్ధిదారులు డకౌట్ అయినట్లుగా బడ్జెట్ ఉందని మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అలవిగాని అంకెలతో బడ్జెట్ నింపారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలుకాని అంకెల గారెడీ. సూపర్ సిక్స్, సంక్షేమానికి కేటాయింపులు లేవు. ప్రజల్ని మభ్యపెట్టడానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లా ఉంది. వాస్తవ బడ్జెట్ కాదు.. గ్రాఫిక్ బడ్జెట్. అమరావతి ఊపిరి పీల్చుకో అని ఓ పత్రిక రాసింది. అమరావతి ఊపిరి పీల్చుకో అని రాశారు కాని.. ఆంధ్ర ప్రదేశ్ ఊపిరి పీల్చుకో అని రాయలేదు. దీని కన్నా దిగజారుడు ఇంకోకటి ఉంటుందా?" అంటూ కన్నబాబు మండిపడ్డారు.

సూపర్ సిక్స్ క్లీన్ బౌల్డ్ అయ్యిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ ఒక పాచిపోయిన లడ్డూ బడ్జెట్.. వైఎస్ జగన్ 14 లక్షల కోట్లు అప్పులు చేశాడని కూటమి నేతలు పదే పదే మాట్లాడారు. కానీ వాస్తవం ఏంటో బడ్జెట్‌లో చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది.. అప్పులు 6 లక్షల కోట్లు కూడా లేవు. తల్లికి వందనం, రైతు భరోసాకు అరకొర కేటాయింపులే చేశారు. దేశ చరిత్రలో 5 నెలలు తర్వాత బడ్జెట్ పెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది" అని వెల్లంపల్లి అన్నారు.

Sri Muneswara
Mob : 90032 12627 / 90032 33359
ஸ்ரீ ஸ்ரீநிவாசா ரியல் எஸ்டேட்
SRI SRINIVASA REAL ESTATE
Land Buying & Selling
No.98, Thiruneelaganda Nagar, Kavangarai, Chennai - 600 066. Email : mukeshnaveen.mg@gmail.com

# తిరువళ్లువర్ విగ్రహం సిల్వర్ జూబ్లీ వేడుకలు



**విల్లివాకం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తరపున తిరువళ్లువర్ విగ్రహం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. కన్యాకుమారిలోని తిరువల్లువర్ విగ్రహాన్ని జనవరి 1, 2000న అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి ఆవిష్కరించారు. విగ్రహం 25వ వార్షికోత్సవాన్ని వచ్చే నెలలో నిర్వహించనున్నారు. అనంతరం తమిళనాడు ప్రభుత్వం తరపున వళ్లువర్ విగ్రహానికి రజతోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ మంగళవారం విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ డిసెంబర్ 31, జనవరి 1వ తేదీల్లో తమిళనాడు ప్రభుత్వం వల్లువర్ విగ్రహం రజతోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. సునామీ సమయంలో కూడా తిరువళ్లువర్ గంభీరంగా నిలిచారు. ఇందుకు సంబంధించి డిజిటల్ టెక్నాలజీ ద్వారా పలు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# నేడు గవర్నర్ రవి తంజావూరు రాక



**అన్నానగర్ న్యూస్:** తమిళనాడు గవర్నర్ ఆర్ ఎన్ రవి బుధవారం తంజావూరు వెళ్తున్నారు. ఇందుకోసం చెన్నై నుంచి విమానంలో తిరుచ్చి వచ్చి అక్కడి నుంచి కారులో తంజావూరుకు వెళ్తాడు. అనంతరం గవర్నర్ ఆర్ ఎన్ రవి మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో తంజావూరు సరస్వతీ మహల్‌కు వెళతారు. ఆ తర్వాత కారులో బయలుదేరి తంజావూరు టూరిజం హౌస్‌కి వెళ్తాడు. అక్కడే భోజనం చేసి కాసేపు విశ్రాంతి తీసుకుంటాడు. అనంతరం సాయంత్రం 4 గంటలకు తంజావూరు ఆలయంలో జరిగే ప్రదోష కార్యక్రమంలో పాల్గొంటారు. వేడుక ముగిసిన తర్వాత ఆయన కారులో బయలుదేరి తిరిగి టూరిస్ట్ హౌస్‌కి వస్తాడు. అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం కారులో తిరుచ్చి బయలుదేరి అక్కడి నుంచి విమానంలో చెన్నైకి వస్తారు. నేడు గవర్నర్ పర్యటన నేపథ్యంలో తంజావూరులో భారీ సంఖ్యలో పోలీసులు బందోబస్తులో నిమగ్నమయ్యారు.

# రుతుపవనాల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు



**విల్లివాకం న్యూస్:** చెన్నైలో సోమవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో చెన్నై కార్పొరేషన్ రిపన్ బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మంగళవారం సందర్శించారు. ఈశాన్య రుతు పవనాల దృష్ట్యా తీసుకున్న ముందస్తు జాగ్రత్తలు, పర్యవేక్షణ చర్యలను ఆయన పరిశీలించారు. అధ్యయనం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..“రానున్న 4 రోజులపాటు తమిళనాడు అంతటా అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. గత 24 గంటల్లో ఉదయం 7.30 గంటల వరకు పలు జిల్లాల్లో వర్షం నమోదు కాలేదు. చెన్నైలో సగటున 3.60 సెం.మీ., దక్షిణ చెన్నైలో సగటున 3.60 సెం.మీ., పెరుంగుడిలో 7.35 సెం.మీ., వర్షం పడింది. అదేవిధంగా, చెంగల్‌పట్, తిరువళ్లూరులో 1.06 సెం.మీ కొన్ని జిల్లాల్లో ఓ మోస్తరు వర్షం పడగా, కాంచీపురంలో 0.6 సెం.మీ కురిసింది. కాగా ఉదయనిధి స్టాలిన్ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. 1,194 మోటార్ పంపులు, 158 సూపర్ షుగర్ మిషన్లు, 524 జెట్ రాడింగ్ మిషన్లు కూడా సిద్ధంగా ఉన్నాయని, అక్టోబర్‌లో కురిసిన వర్షాల కంటే ఇది 21 శాతం ఎక్కువన్నారు. అదేవిధంగా అక్టోబరులో కురిసిన వర్షాల అనుభవంతో పర్యవేక్షణ అధికారుల నివేదిక మేరకు అదనంగా మోటార్లు ఏర్పాటు చేశామని తెలిపారు.




# వర్షాలు కురిస్తే ప్రజలకు మేలు : కె.ఎన్.నెహ్రూ



**విల్లివాకం న్యూస్:** బంగాళాఖాతంలో సోమవారం మధ్యాహ్నం అల్పపీడనం ఏర్పడిందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. ప్రస్తుతం ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు ఆనుకుని ఉన్న ప్రాంతంలో ఈ అల్పపీడనం ఏర్పడి తమిళనాడు వైపు కదులుతుందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. కాగా, చెన్నైలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెన్నైలో మంగళవారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ సందర్భంగా మంత్రి కె.ఎన్.నెహ్రూ మాట్లాడుతూ వర్షాలు కురిసి చెరువులు నిండితేనే తాగునీటి అవసరాలు తీరుతాయని అన్నారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నా అభిప్రాయం ప్రకారం వర్షాలు కురవాలి.. వర్షాలు కురిసి చెరువులు నిండినప్పుడే తాగునీటి అవసరాలు తీరుతాయి.. రెండు రోజుల కష్టాన్ని చూడకండి. తమిళనాడు అంతటా వర్షాలు కురిస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.




# వర్షాలతో సిగ్నల్స్ లోపం : దక్షిణ జిల్లాల రైళ్లు ఆలస్యం



**గిండి న్యూస్:** చెన్నై సహా ఉత్తరాది జిల్లాల్లో తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తోంది. దీంతో సుదూర ఎక్స్ ప్రెస్ రైళ్లు చెన్నైకి ఆలస్యంగా వచ్చాయి. కన్యాకుమారి, తూత్తుకుడి, నెల్లై, తిరువనంతపురం, మదురై, తిరుచెందూర్, సెంగోట్టై, రామనాథపురం, రామేశ్వరం సహా దక్షిణ జిల్లాల నుంచి సోమవారం రాత్రి బయలుదేరిన ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిన్న తెల్లవారుజామున విల్లుపురం చేరుకున్నాయి.అక్కడి నుంచి చెన్నైకి వెళ్లే దారి పొడవునా భారీ వర్షం కురవడంతో రైళ్లు నిర్దేశిత వేగంతో నడవలేకపోయాయి. కొన్ని చోట్ల సిగ్నల్ లోపం ఏర్పడింది. దీంతో రైళ్లు మార్గమధ్యంలో నిలిచిపోయాయి. ఎగ్మోర్ వైపు వెళ్లే కొల్లాం ఎక్స్‌ప్రెస్ రైలు మొదట చిక్కుకుపోయింది. విల్లుపురం దగ్గర రైలు ఆగడంతో ఆ తర్వాత వచ్చిన రైళ్లన్నీ ఒక్కో స్టేషన్‌లో నిలిచిపోయాయి.దీంతో తెల్లవారుజామున 3 గంటలకు ఎగ్మోర్ చేరుకోవాల్సిన కొల్లాం ఎక్స్‌ప్రెస్ గంట ఆలస్యంగా బయలుదేరింది. తదనంతరం, సేలం ఎక్స్‌ప్రెస్, పాండియన్, పొదిగై, రామేశ్వరం, చోళన్, నెల్లై సహా అన్ని రైళ్లు ఆలస్యంగా చేరుకున్నాయి. వర్షం కారణంగా రైళ్లు వేగం తగ్గడం వల్లే ఆలస్యం జరిగిందని రైల్వే అధికారులు తెలిపారు.

## హెూటల్ కిచెన్ లో భారీ అగ్ని ప్రమాదం



**గిండి న్యూస్:** చెన్నై అంబత్తూరు పారిశ్రామిక వాడలో అడయార్ ఆనంద భవన్‌కు చెందిన ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌లో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. మంటలు వంటగది అంతటా వ్యాపించాయి. ఊహించని విధంగా మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది శ్రమించారు. అంబత్తూరు వంటశాలలో తయారుచేసిన ఆహారాన్ని చెన్నై నగరమంతా పంపడం గమనార్హం.





# సినీ నటి కస్తూరిని వెంటనే అరెస్ట్ చేయాలి

## ద్రావిడ దేశం కృష్ణారావు డిమాండ్

**చెన్నై న్యూస్:** ఇటీవల చెన్నై నగరంలో ఒక బహిరంగ సభలో సినీ నటి కస్తూరి మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితం తమిళనాడు లోని అంతఃపుర రాణులకు సేవ చేయటానికి వచ్చిన వారే తెలుగువారని మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కుటుంబాన్ని కించపరుస్తూ మాట్లాడడమే గాక తెలుగు మాట్లాడితే చాలు మంత్రివర్గంలో స్థానం సంపాదిస్తున్నారని ఎగతాళి చేస్తూ మాట్లాడారు. ఈ చర్యలను ఖండిస్తూ అనేక తెలుగు సంఘాలు నిరసనలు చేయడమే గాక అనేక పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసిన పిదప ఐపీసీ చట్టంలోని 4 కేసులను చెన్నై ఎగ్మోర్ పోలీస్ స్టేషన్లో కస్తూరిపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. సమన్లు జారీ చేయడానికి పోలీసులు కస్తూరి ఇంటికి వెళ్ళగా ఇంటికి తాళం వేసి పారిపోయారు. అంతేగాక తన సెల్ ఫోన్ సైతం స్విచ్ ఆఫ్ చేశారు. ఈ విషయంపై ఈరోజు కరుణానిధి పూర్వికుల స్వస్థలమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు పక్కనే ఉన్న చెరువు కొమ్ము పాలెం గ్రామాన్ని ద్రావిడ దేశం కృష్ణారావు సందర్శించి కరుణానిధి బంధువుల సాయంతో శిధిలావస్థలో ఉన్న కరుణానిధి ఇంటిని ద్రావిడదేశం కార్యకర్తలతో సందర్శించారు. అక్కడ కృష్ణారావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఒక బీసీ వర్గానికి చెందిన తెలుగు వారైన కరుణానిధి గారి పూర్వీకులు తమిళనాడులో ఒకప్పుడు స్థిరపడ్డారనియు , కరుణానిధి తన వాక్చాతుర్యంతో, సినీ రంగంలో పదునైన తన సంభాషణలతో తమిళ నాడు రాష్ట్రానికి ఒక ముఖ్యమంత్రి అయ్యారు అంటే బీసీలకు ఇది ఒక గర్వకారణం అని కృష్ణారావు అన్నారు. దేశం మొత్తం మీద పెరియార్ సిద్ధాంతాలను పాటిస్తూ తమిళనాడులో సామాజిక న్యాయాన్ని అమలుపరిచిన అంతటి మహా నాయ కుడు కుటుంబాన్ని చిన్న చిన్న వేషాలు వేసుకొనే సినీ నటి కస్తూరి కేవలంగా మాట్లాడటమే గాక తెలుగువారిని అందర్నీ కించపరుస్తూ ప్రసంగాలు చేసి ఇప్పుడు పోలీసులకు భయపడి పారి పోయిందని ఆమె ఎక్కడ ఉన్నా పోలీసులు వెంటనే ఆమెను అరెస్టు చేయాలని కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తలు కస్తూరి ఫోటోలకు నిప్పంటించి తమ నిరసనను తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకుడు బంకా చిరంజీవి, యాదవ జేఏసీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, కాటమరాజు ప్రొటెక్షన్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజు యాదవ్, నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు డాక్టర్ వెంకటేశ్వర్లు, రంగారావు, కొండలు, మిరియాల రాఘవ, పెళ్లూరు శేషారావు తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర మంత్రికి స్టాలిన్ లేఖ



**విల్లివాకం న్యూస్:** రామేశ్వరానికి చెందిన జాలర్లను విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి స్టాలిన్ లేఖ రాశారు. 9 నవంబర్ 2024న రామేశ్వరానికి చెందిన 23 మంది మత్స్యకారులను శ్రీలంక నావికాదళం అరెస్టు చేయగా, మంగళవారం (12-11-2024) నాగపట్నం కు చెందిన 12 మంది మత్స్యకారులను సీమాంతర చేపల వేటకు పాల్పడ్డారనే ఆరోపణలపై అరెస్టు చేశారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ మంగళవారం కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాశారు. శ్రీలంక అధికారులతో భారతీయ మత్స్యకారుల అరెస్టుల సంఖ్య పెరుగుతోందని అందులో రాశారు. ఇలాంటి అరెస్టులు మత్స్య కారుల జీవనోపాధికి విఘాతం కలిగిస్తున్నాయని, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందు లు పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2 మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్‌లు మరియు ఒక రిజిస్టర్ కాని బోటులో చేపలు పడుతున్న రామేశ్వరం నుండి 23 మంది మత్స్యకారులను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసిందని ముఖ్యమంత్రి తన లేఖలో పేర్కొన్నారు.

# మెట్రో ప్రయాణికులకు గుడ్‌న్యూస్ : రూ.10కే బైక్ టాక్సీలు



ప్రస్తుతం దేశంలోని ప్రధాన నగరాల్లో మెట్రో రైళ్లు.. నగరవాసులకు సురక్షితమైన, వేగవంతమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. మెట్రోలో ప్రయాణించే ప్రయాణికులకు ఇది శుభవార్త. ఒక చోటు నుంచి మరో చోటుకు మెట్రోకు వెళ్లిన తర్వాత.. అక్కడి నుంచి గమ్యస్థానాలకు వెళ్లడానికి ఆటో, బస్సు, సొంత వాహనాలు లేదా ఇతర టాక్సీలను ఆశ్రయిస్తూ ఉంటాం. అయితే ఇక నుంచి అలాంటి ఇబ్బంది అవసరం లేదు. ఎందుకంటే మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులే ప్రత్యేకంగా బైక్ టాక్సీలు ఏర్పాటు చేశారు. నగరంలోని 12 మెట్రో స్టేషన్లలో ఈ బైక్ టాక్సీలను అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇక మహిళల కోసం ప్రత్యేకంగా మహిళలే నడిపే బైక్ టాక్సీలు అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. అయితే ఈ బైక్ టాక్సీలు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ అందుబాటులోకి తీసుకువచ్చింది.

ఢిల్లీ మెట్రో పరిధిలో ప్రస్తుతం 12 మెట్రో స్టేషన్లలో ఈ బైక్ టాక్సీ సౌకర్యాన్ని ప్రారంభించినట్లు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు వెల్లడించారు. ఇక మరికొన్ని రోజుల్లోనే మరిన్ని మెట్రో స్టేషన్లకు ఈ బైక్ టాక్సీ సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఢిల్లీ మెట్రోలో ప్రయాణించేవారు డీఎంఆర్‌సీకి చెందిన ఢిల్లీ సార్థి 2.0 మొబైల్ యాప్ ద్వారా ఈ బైక్ టాక్సీలను బుక్ చేసుకోవచ్చని వివరించారు. ఈ బైక్ టాక్సీ సేవలను ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డీఆర్ఎంసీ ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే 3 నెలల్లో మిగిలిన స్టేషన్లలో కూడా ఈ బైక్ టాక్సీలు అందుబాటులోకి రానున్నాయని డీఎంఆర్‌సీ పేర్కొంది.



*With best compliments from*
**Rtn, J.S.K. Naidu**
**Proprietor**
**9840066772**

**NATIONAL INDUSTRIAL SECURITY AGENCY**
*Specialized in security services*

**The best & Reliable Security Services for**
- Institutions
- Industries
- Commercial Offices
- Apartments
- Bungalows
- Hospitals
- Banks
- Bouncer Ceremonial Functions & Events



**JSK SECURITY SERVICES (P) LTD**
*Specialized in investigation of*



Matrimonial
Thefts
Finger Prints
Pre & Pro Bio Data of Employees
Company records of Employees

No.28/24, 1st Main Road, Jai Nagar, Arumbakkam, Ch-106
Ph: 044-43531187 | Mobile: 98400 39394 | 98400 28888
E-Mail: nisaagency01@gmail.com
15


# సీమాన్ ముఖ్యమంత్రి కల మానుకోవాలి



**అన్నానగర్ న్యూస్:** నామ్ తమిళ్ పార్టీ కోఆర్డినేటర్ సీమాన్ తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని నటి విజయలక్ష్మి ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. కేసు విచారణలో ఉండగానే హఠాత్తుగా కేసు ఉపసంహరించుకున్న నటి విజయలక్ష్మి బెంగళూరు వెళ్లారు. అయితే ఎప్పటికప్పుడు విజయలక్ష్మి సీమాన్‌ని తీవ్రంగా విమర్శిస్తూ వీడియోలు పోస్ట్ చేస్తూనే ఉన్నారు.అందుకు సంబంధించి సోమవారం నటి విజయలక్ష్మి 'వందాచు మీండుం మిస్టర్ సీమాన్' అనే వీడియోను విడుదల చేశారు. అందులో విజయలక్ష్మి,

వందాచ్చు మీండుం మిస్టర్ సీమాన్... చాలా మంచి మనిషిలా తమిళ జాతీయవాదం గురించి కథలు చెబుతూ.. నేను చాలా మంచి తమిళ నాన్నకు, అమ్మకు పుట్టానని సీమాన్ చెబుతున్నాడు. మరి నేను హిందీ తండ్రి మరియు తల్లికి పుట్టానా? నేను కూడా తమిళ తండ్రికి, తల్లికి పుట్టాను. ఏమీ లేదు మిస్టర్ సీమాన్... మొన్న మీరు నన్ను ముఖ్యమంత్రిని చేయండి అన్నారు..తమిళనాడు ప్రజలకు ఒక విషయంపై క్లారిటీ ఇవ్వండి..అప్పుడే మిమ్మల్ని ముఖ్యమంత్రిని చేయాలా... వద్దా అనేది నిర్ణయిస్తారు.... గతేడాది మార్చి నుంచి ఆగస్టు వరకు నా బ్యాంకు ఖాతాలో యాభై వేలు వేసావు, ఈ విషయం కయల్విలికి తెలియకూడదని, మన నామ్ తమిలర్ పార్టీ వాళ్లకు తెలియకూడదని, మీడియాకు తెలియకూడదని, తమిళనాడు ప్రజలకు తెలియకూడదని ప్రమాణం చేశావు. అదంతా దాచిపెట్టి నా పేరు చెడగొట్టడానికే డీఎంకే విజయలక్ష్మిని తీసుకొచ్చిందని అబద్ధం చెప్పి.. అంతేనా మీ నిజాయితీ? ఇదంతా చూసి తమిళనాడు ప్రజలు నిన్ను ముఖ్యమంత్రిని చేయబోతున్నారా? నిజం చెప్పే దమ్ము నీకు లేదు. మీలాంటి దేశద్రోహుల చేతుల్లో తమిళనాడు ఎప్పటికీ పడదు. అందుకే నీ ముఖ్యమంత్రి కలను ఇంతటితో వదులుకో. నా కన్నీళ్లు నిన్ను ఒంటరిగా వదలవు.. అని నటి విజయలక్ష్మి మాట్లాడారు.

# ఇంటూరి కుటుంబ సభ్యులను పరామర్శించిన వైయస్ జగన్

**తాడేపల్లి:** సోషల్ మీడియా యాక్టివిస్టు ఇంటూరి రవికిరణ్ కుటుంబ సభ్యులను వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ ను సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఇంటూరి రవికిరణ్ భార్య ఇంటూరి సుజన కలిశారు. పోలీసులు తన భర్తను వేధించారని, బలవంతంగా సంతకం చేయించారని సుజన వైయస్ జగన్‌కు తెలిపారు. పోలీసుల తీరు అసలు బాగోలేదు. నా భర్తపై తప్పుడు కేసులు పెట్టి గతనెల 21 నుంచి స్టేషన్ల చుట్టూ తిప్పుకున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు వైయస్ జగన్ ధైర్యం చెప్పి..అండగా ఉంటానని భరోసా కల్పించారు.

అనంతరం సుజన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న నా భర్త ఇంటూరి రవికిరణ్‌ను తీవ్రంగా ఇబ్బందిపెడుతున్నారు. ఆగస్టులో గుడివాడ పోలీసులు అరెస్టు చేశారు. ఆ తరువాత నుంచి అరండల్ పేట, వైజాగ్, రాజమండ్రి పోలీసులు అరెస్టు చేస్తునే ఉన్నారు. ఇప్పటి వరకు 9 కేసులు నమోదు చేశారు. పొద్దు నుంచి రాత్రి వరకు స్టేషన్‌లో కూర్చోబెట్టి పోలీసులు



వరస్ట్‌గా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకు అధికార పార్టీ నుంచి వస్తున్న ఫోన్ల ఆధారంగా నా భర్తపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. పోలీసు స్టేషన్ నుంచి బెయిల్ రావడమే ఆలస్యం.. వెంటనే మరో స్టేషన్ పోలీసులు వచ్చి అరెస్టు చేసి రాష్ట్రమంతా తిప్పుతున్నారు. మొన్న మహారాణిపేట నుంచి రాజమండ్రికి తీసుకెళ్లారు. రాజమండ్రి సీఐ బలవంతంగా సంతకాలు చేయించుకొని వాళ్లకు ఇష్టం వచ్చినట్లు రాసుకుంటున్నారు. జగనన్నకు ఈ విషయాలన్నీ చెప్పాను. అండగా ఉంటానని జగనన్న భరోసా ఇచ్చారు. అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులపై అందరిపై ప్రైవేట్‌గా కేసులు పెడతామని సుజన హెచ్చరించారు. కాగా, సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఇంటూరి రవికిరణ్‌ను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్ర వరం ప్రకాష్‌నగర్ పోలీసులు ఆదివారం రాత్రి అరెస్టు చేశారు. ప్రకాష్‌నగర్ పోలీసులు విశాఖపట్నం వెళ్లి అక్కడ మహారాణిపేట పోలీసుల అదుపులో ఉన్న ఆయన్ను అరెస్టు చేసి రాత్రి 11 గంటల సమయంలో రాజమహేంద్రవరం తీసుకొచ్చారు. రవికిరణ్ అరెస్టుపై ఆయన భార్య సుజనకు కనీస సమాచారం ఇవ్వలేదు. ఎవరి సంతకం లేని ఒక పేపర్ చూపించి రాజమహేంద్రవరం తరలించారు. దీంతో ఆందోళన చెందిన ఆమె హుటాహుటిన సోమవారం తెల్లవారుజామున ప్రకాష్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. తన భర్త రవికిరణ్ ఆచూకీ తెలపాలని కోరారు. హార్ట్ పేషెంట్ అయిన తన భర్త మందులు వేసుకోవాలని పోలీసుల్ని బతిమాలారు.

12 గంటలపాటు స్టేషన్‌లోనే ఉన్న ఆయన్ని తనకు చూపించాలని కోరారు. అయినా పోలీసులు కనికరించలేదు. సెంట్రల్‌జోన్ డీఎస్పీ రమేష్‌బాబు ప్రకాష్‌నగర్ స్టేషన్‌కి రాగానే ఇన్‌స్పెక్టర్ బాజీలాల్ ఎఫ్ఐఆర్ సిద్ధం చేశారు. అనంతరం రవికిరణ్ భార్య సుజనను సంతకం చేసేందుకు పిలిచారు. ఏ నేరం చేశారని తన భర్తను అరెస్టు చేశారంటూ సుజన పోలీసులను నిలదీశారు. చివరకు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో రవికిరణ్‌కు రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, కోర్టుకు తరలించారు.

## అప్పులు, వడ్డీల చెల్లింపు పెనుభారమే

**అమరావతి:** గత పాలకుల తప్పిదాలు ఆ తర్వాత వచ్చే ప్రభుత్వాల బడ్జెట్ నిర్వహణపై ప్రభావం చూపుతుండటంతో రాష్ట్రంపై అప్పులు, వడ్డీల భారం ఏటా పెరుగుతూ పోతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అసలు, వడ్డీల రూపంలో రూ. 53,253.30 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. వీటిల్లో కేంద్ర రుణాలు, ప్రజా రుణం, ఇతర రుణాల రూపంలో అసలు మొత్తం రూ. 24,498.98 కోట్లు కాగా, వడ్డీల రూపంలో చెల్లించాల్సింది రూ. 28,754.32 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొత్తం బడ్జెట్ అంచనాలతో పోలిస్తే ఇది ఏకంగా 18.08 శాతం. అదే రెవెన్యూ రాబడుల అంచనాలతో పోలిస్తే ఈ రుణ చెల్లింపుల భారం 26.47 శాతం. గడిచిన అయిదు సంవత్సరాలుగా పరిశీలించి చూసినా రాష్ట్రానికి వస్తున్న రాబడిలో నాలుగోవంతు పైగా అప్పులు, వడ్డీలు చెల్లించే దుకే సరిపోతోంది. ఇవి కేవలం అధికారికంగా పేర్కొన్న అప్పుల భారం. మరోవైపు ప్రభుత్వాలపై కార్పొరేషన్ల అప్పుల భారమూ అదనంగా పడుతోంది. నిజానికి ప్రభుత్వ కార్పొరేషన్లు తమ కార్యకలాపాల ద్వారా నిధులు సంపాదించి ఆ మొత్తాల నుంచి అప్పులు, వడ్డీలు తీర్చవలసి ఉంటుంది. చాలా కార్పొరేషన్లకు అసలు ఎలాంటి ఆర్థిక కార్యకలాపాలూ లేవు. దీంతో ప్రభుత్వమే ఆయా కార్పొరేషన్‌లకు బడ్జెట్ కేటాయింపులు చేసి వాటి ద్వారా రుణాలు తీర్చవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో అసలు అప్పులు, వడ్డీల భారం ఎక్కువగా ఉంటోంది. క్రమేణా అప్పులు తగ్గించుకోవడం, ఆర్థిక కార్యకలాపాలు, రాబడులు పెంచుకోవడం ద్వారా మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# వంచనకు నిలువెత్తు సాక్ష్యమే ఈ బడ్జెట్

**అమరావతి:** సూపర్ సిక్స్ సహా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు నిధులు కేటాయించకుండా, రూ.41 వేల కోట్లు పెంచుతూ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను వంచిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. చంద్రబాబు మార్కు వంచనకు ఈ బడ్జెట్ నిలువెత్తు సాక్ష్యమంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ వేదికగా ఎండగట్టింది. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారంటూ పచ్చి అబద్ధాలు చెబుతోంది . ఇది ప్రజలు మెచ్చే బడ్జెట్ కాదు.. ఇది వంచన బడ్జెట్. సూపర్ సిక్స్ హామీలకు నిధులు కేటాయింపులు లేవు. ఆద్యంతం అబద్ధాలు.. అవాస్తవాలు..వక్రీకరణల సమాహారమే ఈ బడ్జెట్. ఎంతో గొప్ప బడ్జెట్ అని చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చెబుతున్నారు. వారిని వైయస్ఆర్‌సీపీ కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. దమ్ముంటే వీటికి సమాధానం చెప్పాలని ఎక్స్ వేదికగా కూటమి నేతలకు సవాలు విసిరింది.

- 2024-25 వార్షిక బడ్జెట్ రూ.2,94,427 కోట్లు కాగా, గత ఏడాది సవరించిన అంచనాల మేరకు బడ్జెట్ రూ.2,53,500 కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి రూ.41 వేల కోట్ల పెరుగుదల ఎలా సాధ్యం
- అందులోనూ ఒక్క దీపం పథకంలో ఒక సిలిండర్ మినహా, సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలకు కేటాయింపులు చూపలేదు.
- అంటే సంక్షేమం లేకున్నా, రూ.41 వేల కోట్లు ఎక్కువ చూపిస్తున్నారు. ఇక అమరావతి పనుల కోసం చూపిన రూ.15 వేల కోట్లు.. గ్రాంటా లేక అప్పా అనేది ప్రశ్నార్థకం.
- తొలి ఆరు నెలల్లో రాబడి రూ.41,500 కోట్లు అయితే, మిగిలిన ఆరు నెలల్లో రూ.78 వేల కోట్ల ఆదాయం ఎలా సాధ్యం
- యువగళం కింద యువతకు ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతిగా ఇస్తామని హామీ ఇుచ్చారు. ఆ పథకానికి బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదు
- తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. బడ్జెట్‌లో స్పష్టమైన కేటాయింపులు ఎందుకు లేవు
- వాస్తవానికి తల్లికి వందనంలో 83 లక్షల మంది పిల్లలకు రూ.12,450 కోట్లు కావాలి. అలాంటప్పుడు ఇప్పుడు కేటాయించిన మొత్తం ఎంత మందికి సరిపోతుంది
- అన్నదాత సుఖీభవ పథకానికి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయింపు కనిపిస్తోంది. వ్యవసాయ మంత్రి చెప్పిన ప్రకారం ఆ పథకానికి రూ.4,500 కోట్లు కేటాయించారు. మిగతా రూ.3500 కోట్లు పీఎం కిసాన్ నుంచి వచ్చేది. నిజానికి ఈ పథకంలో అర్హులైన రైతులు 53.53 లక్షల మందికి ఇవ్వాలంటే రూ.10,706 కోట్లు కావాలి. మరి రూ.1000 కోట్లు ఎలా సరిపోతుంది
- దీపం పథకానికి రూ.895 కోట్లు కేటాయించారు. ఈ మొత్తంతో కేవలం 95 లక్షల కుటుంబాలకే ఇవ్వడం వీలవుతుంది. రాష్ట్రంలో 1.42 కోట్ల రేషన్‌కార్డులు ఉన్నాయి. ఈ లెక్కన మిగతా వారందరికీ ఇవ్వరా
- ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రూ.37,300 కోట్లు కావాలి. ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున 2,07,30,000 మందికి ఇవ్వాలి. దీని ఊసే లేదు.
- మహిళలకు ఉచిత బస్సు ప్రస్తావనే లేదు.
- 2014 ఎన్నికల్లో కూడా వ్యవసాయ రుణాల మాఫీ, సున్నా వడ్డీ రుణాలు, ధరల స్థిరీకరణ నిధి, డ్వాక్రా రుణాల మాఫీ, కాపులు, చేనేతలకు సాయం, నిరుద్యోగ భృతి.. ఇలా అన్ని హామీలు నెరవేర్చకుండా మోసం చేశారు.




## అధైర్య పడొద్దు ..

**తాడేపల్లి:** ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే గొంతు నులుముతున్న పాలకులపై వైయస్ఆర్‌సీపీ పోరాడుతోంది. ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులు, కేసులకు అధైర్యపడొద్దు..అండగా ఉంటానని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి భరోసా కల్పించారు. బాధితులకు వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అండగా నిలు స్తూ.. న్యాయ సహాయం అందిస్తోంది. అంతేకాదు.. అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై ప్రయివేటు కేసులు పెడతామని ఇదివరకే వైయస్ జగన్ హెచ్చరించారు. ఏపీలో అక్రమ కేసులు, నిర్బంధాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే వందలాది మంది వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేశారు. కార్య కర్తలే కాదు.. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలపైన కూడా కుట్ర పూరితంగా కేసులు పెడుతోంది కూటమి ప్రభుత్వం. ఈ క్రమంలో.. ఇంటూరి రవికిరణ్‌పై వేధింపుల పర్వం కొనసాగుతోంది. ఆయన్ని స్టేషన్లు మారుస్తూ వేధిస్తున్నారు. వర్రా రవీంద్రారెడ్డిని శారీరకంగానూ హింసించి.. జైలు పాలు చేశారు. చివరికి.. తనకు నచ్చినట్లుగా సినిమా తీసే సినీ డైరెక్టర్ రాంగోపాల్ వర్మను చంద్రబాబు ప్రభుత్వం వదల్లేదు. ఎలాంటి అన్యాయం జరిగినా వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుంది.

## జైల్లో ఉన్న సోషల్ మీడియా యాక్టివిస్టులకు వైయస్ఆర్‌సీపీ నేతల పరామర్శ

**గుంటూరు:** సోషల్ మీడియా కార్యకర్తలకు వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గుంటూరు జైల్లో ఉన్న సోషల్ మీడియా యాక్టివిస్టులు మేకా వెంకట్రామిరెడ్డి, కళ్ళం హరికృష్ణ రెడ్డితో పాటు పానుగంటి చైతన్యను వైయస్ఆర్‌సీపీ నేతలు అంబటి రాంబాబు, పేర్ని నాని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు మంగళవారం పరామర్శించారు. అనంతరం అంబటి మీడియాతో మాట్లాడుతూ.. మహిళ అని చూడకుండా పోలీసులు టార్చర్ చేస్తున్నారన్నారు. సుధారాణి దంపతులను పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. వర్రా రవీంద్రారెడ్డిని రాత్రి ఎందుకు అరెస్ట్‌చేశారు. ముసుగు వేసి మీడియా ముందు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఏముంది. ఏపీలో పౌర హక్కులు ఏమౌతున్నాయి." అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. పోలీసులు చట్ట ప్రకారం పనిచేయాలి. టీడీపీకి అనుకూలంగా పనిచేయొద్దన్న అంబటి.. పోలీసులు కక్షగట్టి అందరిని కేసుల్లో ఇరికించాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. గుంటూరు సబ్ జైలులో సోషల్ మీడియా కార్యకర్త సుధారాణి, ఆమె భర్తలను రిమాండ్ చేశారు. సుధారాణి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండేవారు. భార్య, భర్తలు ఇద్దరూ జిల్లా జైలులో లేరు. పిటి వారెంట్ వేసి ఎక్కడికి తీసుకెళ్లారు తెలీదు. చిలకలూరిపేట సుధారాణి దంపతులను అక్రమంగా అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌లో కొట్టి, కోర్టులో ప్రవేశ పెట్టారు.




